HICON SERIES

CLASS 5 TERM-1

# తెలుగు భారతి

## LESSON 6






CLICK HERE TO ACTIVATE

**LESSON**
PART 2

# 6. సాధిస్తాం



తెలుగు తల్లి బిడ్డలం !
వెలుగు నింపు దివ్వెలం !!

చేయిచేయి కలుపుతాం
చెలిమితోడ మెలగుతాం
జాతిగీతి పాడుతాం
చదువులన్ని చదువుతాం !

క్రమ శిక్షణ పాటిస్తాం
శ్రమదానం సాగిస్తాం
పరిశుభ్రతను పాటిస్తాం
ప్రగతి బాట పయనిస్తాం !

చక్కటి పాదులు చేసేస్తాం
మొక్కలు ఎన్నో నాటేస్తాం
పచ్చదనాన్నే తెచ్చేస్తాం
ప్రకృతి అందం పెంచేస్తాం !



స్నేహసుధలనే చిందిస్తాం
శాంతిని మేమూ పంచిస్తాం
ఆదర్శంగా జీవిస్తాం
అందరమొకటై సాధిస్తాం!

తెలుగు తల్లి బిడ్డలం !
వెలుగు నింపు దివ్వెలం !!

# అభ్యాసం

## I. అర్థాలు :

| | | | | | |
|---|---|---|---|---|---|
| వెలుగు | = | కాంతి | సుధ | = | అమృతం |
| దివ్వెలు | = | దీపాలు | శ్రమదానం | = | శక్తిని దానం చేయడం |
| చెలిమి | = | స్నేహం | పాదు | = | చెట్టు చుట్టూ త్రవ్వు గుంట |
| గీతి | = | పాట | ప్రగతి | = | అభివృద్ధి |
| క్రమశిక్షణ | = | ఋజువర్తన | ఆదర్శం | = | నమూనా |

## II. భావం :

- మేమంతా తెలుగుతల్లికి ముద్దుబిడ్డలము. కాంతిని ఇచ్చే దీపాల్లాంటి వాళ్ళం.
- మేమంతా చేతులు కలిపి స్నేహంగా ఉంటాము. జాతీయగీతాన్ని పాడుతాము. ప్రపంచంలోని విజ్ఞానాన్నంతా నేర్చుకుంటాము. మంచి ప్రవర్తన కలిగి ఉంటాము. మా శ్రమనంతా దానం చేసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తాము. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాము. అభివృద్ధికి బాటలు వేస్తాము.
- చక్కగా పాదులు చేసి, ఎన్నో మొక్కలు నాటుతాము. భూమికి పచ్చదనాన్ని తెస్తాము. ప్రకృతి అందంగా ఉండేటట్లు చేస్తాము.
- స్నేహమనే అమృతాన్ని పంచిపెడతాము. ప్రపంచశాంతిని కలుగజేస్తాము. ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాము. పిల్లలందరం కలిసి ఇవన్నీ సాధిస్తాము.

## III. క్రింది ఖాళీలను పూరించండి.

1. ...................................................... నింపు దివ్వెలం !!
2. జాతి ...................................................... పాడుతాం.
3. ...................................................... బాట పయనిస్తాం !
4. ...................................................... ఎన్నో నాటేస్తాం.

## IV. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.

1. తల్లి = ...................................................... ......................................................
2. బిడ్డ = ...................................................... ......................................................
3. చెలిమి = ...................................................... ......................................................
4. ప్రగతి = ...................................................... ......................................................

V. క్రింది పదాలతో సొంతవాక్యాలు వ్రాయండి.

1. మెలగు : ......................................................................................................................
......................................................................................................................................

2. చెలిమి : ......................................................................................................................
......................................................................................................................................

3. శ్రమదానం : ......................................................................................................................
......................................................................................................................................

4. ప్రగతి : ......................................................................................................................
......................................................................................................................................

VI. ఇతర వచనాలు వ్రాయండి.

1. దివ్వెలు – ......................................
2. చేయి – ......................................
3. గీతం – ......................................
4. జాతి – ......................................

VII. వ్యతిరేకపదాలు వ్రాయండి.

1. వెలుగు × ......................................
2. చెలిమి × ......................................
3. పరిశుభ్రత × ......................................
4. ప్రగతి × ......................................

VIII. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1. తెలుగుతల్లి బిడ్డలు ఎలాంటివారు ?
2. పిల్లలంతా చేతులు కలిపి ఏమి చేస్తామంటున్నారు ?
3. పిల్లలు ఏమి పాడుతామంటున్నారు ?
4. శ్రమదానంతో ఏమి చేస్తామంటున్నారు ?

## వ్యాకరణము

**అసమాపక క్రియ :** క్రియ అనగా పని అని తెలుసుకొన్నారు. కొన్ని వాక్యాలలోని క్రియలు ఆ వాక్యానికి పూర్తి అర్థాన్ని ఇవ్వవు. అలాంటి క్రియా పదాలను అసమాపక క్రియా పదాలు అంటారు.

ఉదా : తిని, చేసి, నవ్వి

క్రింది వాక్యాలలోని అసమాపక క్రియా పదాలను గుర్తించండి.

1. గోపి గుంటను త్రవ్వి, మొక్కను నాటాడు.
2. సీత జడ వేసుకొని, పూలు పెట్టుకున్నది.
3. బలరాముడు నాగలి పట్టి, యుద్ధం చేసేవాడు.
4. లలిత కాలేజీకి వెళ్ళి, సంగీతం నేర్చుకుంటున్నది.
5. పూర్ణ ఆహారము తీసుకొని, బజారుకు వెళ్ళాడు.